కుట్టు మిషన్ల పథకం పై స్పష్టత ఏది....?

- అర్హుల ఎంపిక, పంపిణి పై జాప్యం..!
- ఎదురు చూస్తున్న దరఖాస్తు దారులు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -28(అక్షరం న్యూస్)

మహిళ లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇంటి ఇంటికి ఇందిరమ్మకుట్టు మిషన్ ల పంపిణి పథకం ను ప్రవేశ పెట్టింది దరఖాస్తు ల స్వీకరణ గడువు సైతం సెప్టెంబర్ 30వ తేది తో ముగిసింది. నియోజకవర్గం కు వెయ్యి టార్గెట్ అంటూ ప్రభుత్వం ప్రకటించిన ఇప్పటి వరకు పథకం అమలు పై స్పష్టత రాలేదు. బీ సి కుటుంబా లోని కుట్టు పని పై ఆధార పడి జీవనోపాధి పొందాలనుకునే మహిళా లకు కుట్టు మిషన్ లు అందించే పథకం అమలు, అర్హుల ఎంపిక, పంపిణి ప్రక్రియ ల పై స్పష్టత రాకపోవడం తో దరఖాస్తు దారు లు ఎదురు చూస్తున్నారు.అసలు కుట్టు మిషన్ లు అందుతాయా లేదా అనే సంధిగ్ధం లో ఉన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా లో ప్రభుత్వం తొలి విడతగా ప్రతి నియోజకవర్గానికి వెయ్యి కుట్టుమిషన్లు వంద శాతం సబ్సిడీతో అందించాలని నిర్ణయించింది. ఇందులో రాజన్న సిరిసిల్ల జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ రెండు ప్రధాన నియోజకవర్గాలు ఉన్నాయి. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, తంగళ్లపల్లి, వీర్నపల్లి, సిరిసిల్ల మున్సిపాలిటీ ఉండగా, వేములవాడ నియోజక వర్గంలో వేములవాడ అర్బన్, వేములవాడ మున్సిపాలిటీ, వేములవాడ రూరల్, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాలతో పాటు జగిత్యాల జిల్లా పరిధిలో ఉన్న కథలాపూర్, భీమారం, మేడిపల్లి మండలాలు ఉన్నాయి. జిల్లాలోని బోయినపల్లి మండలం చొప్పదండి నియోజకవర్గంలో ఉండగా, ఇల్లంతకుంట మండలం మానకొండూరు నియోజకవర్గంలో ఉంది. ఒక్కో కుట్టు మిషన్ విలువ రూ.12 వేల వరకు ఉంటుంది. వీటిని రాజన్న సిరిసిల్ల జిల్లాకు 2 వేల వరకు ఆటోమేటిక్ కుట్టుమిషన్లు మహిళలకు అంది ఇవ్వనున్నారుకుట్టు మిషన్ లు అందించాలి మహిళల కు స్వయం ఉపాధి కల్పించే కుట్టు మిషన్ ల పంపిణి పథకం పై నిర్లక్ష్యం గా వ్యవహరించడం సరి కాదని పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు,మహిళలకు కుట్టు మిషన్ లు అందించడం తో పాటు అవసరమైన శిక్షణ ఆర్థిక సహాయం, మార్కెటింగ్ అవకాశాలు కల్పించి నప్పుడే ప్రయోజనం చేకూరుతుంది అనే విమర్శలు వస్తున్నాయిఇప్పటి కైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కుట్టు మిషన్ లు అందించాలని కోరుతున్నారు

పోతుగల్ మార్కెట్ కమిటీ చేర్మెన్‌గా ఆరుట్ల మహేష్ రెడ్డి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -28(అక్షరం న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతన పాలక వర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ చైర్మన్‌గా ఆరుట్ల మహేష్ రెడ్డి , వైస్ చైర్మన్‌గా సడి మెల బాలయ్య ను నియమించిందిడైరెక్టర్ లుగా గూడ సిద్ద రెడ్డి, అనమేని రాజు, బాధవత్ గోవర్ధన్,సద్ది మధు, గంత రాజు,ముక్క నర్సిములు, ఊరడి ప్రశాంత్, బత్తుల నవీన్, డాకూరి మహేందర్, కుంబాల యాదగిరి రెడ్డి,చేపూరి మహేష్ లను నియమించింది.నూతన పాలకవర్గం రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనుంది.ఈసందర్భంగా మహేష్ మాట్లాడు తు రైతుల సంక్షేమ ము కోసం నిరంతరం శ్రమిస్తా అని, మార్కెట్ ను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దుతానని తెలిపారు, తనకు పదవి రావడానికి సహకరించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. నియామకమైన పాలకవర్గానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -28(అక్షరం న్యూస్)

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ప్రతి ధాన్యపు గింజకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు కోరారు మండల కేంద్రం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ముస్తాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వానాకాలం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొనుగోలు కేంద్రాలను సర్పంచ్ చైర్మన్ లతో కలిసి ప్రారంభించిన ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి దేశంలో ఏ రాష్ట్రం రైతులకు ఖర్చుపెట్టిన విధంగా లక్ష కోట్లకు పైగా ఖర్చుపెట్టింది అన్నారు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందు కు పోతున్నరన్నారు బిఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి యెల్ల బాల్ రెడ్డి,పాక్స్ చైర్మన్ అన్నం రాజేందర్ రెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ కొండశీ రాజిరెడ్డి, ఉపసర్పంచ్ తాళ్ళ విజయ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట రమణ రెడ్డి,ఆరుట్ల మహేష్ రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు గోవర్ధన్ నాయక్, ఎద్దండి మహేందర్ రెడ్డి,సద్ది మధు, బండారి సాయి, పుల్లూరి రవి కుంభాల ప్రశాంత్ రైతులు సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

పల్లెల్లో పండుగవై శీనన్న.. జన్మదిన వేళ ప్రత్యేక గేయం..

- మంత్రి పొంగులేటిపై అభిమానంతో పాట రూపకల్పన..
- క్యాంపు కార్యాలయంలో గేయావిష్కరణ..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

ఖమ్మం: పల్లెల్లో పండుగై.. ప్రజల గుండెల్లో అభిమానమై నిలిచిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక గేయాన్ని రూపొందించారు. 'పల్లెల్లో పండుగవై శీనన్న..' పల్లవితో సాగే ఈ పాటను బుధవారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.బంజారా రమేష్ ఆలపించిన ఈ ప్రత్యేక గేయాన్ని సాంస్కృతిక విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్ చార్జ్ కానుగుల రాధాకృష్ణ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కళాకారులు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న మంత్రి పొంగులేటిపై అభిమానంతో ప్రత్యేక పాటను రూపొందించడం అభినందనీయమన్నారు. జన్మదిన వేళ పాట రూపంలో తమ అభిమానాన్ని చాటుకోవడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం కానుగుల రాధాకృష్ణతో పాటు పలువురు కళాకారులు తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేశారు.

సర్ క్రింద ఒక్క ఓటు కూడా తొలగించలేదు

- ఓటు ఎక్కడ తొలగించారో చెప్పాలని మంత్రి వివేక్ కి సవాల్
- బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి, అక్టోబర్ 28/ అక్షరం న్యూస్ -:

పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో, చెన్నూరు నియోజకవర్గ పరిధిలో సర్ కార్యక్రమం కింద ఏ ఒక్కరు ఓటును అధికారులు తీసారో ఎంపీ గడ్డం వంశీకృష్ణ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి చూపించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ డిమాండ్ చేశారు. బుధవారం బిజెపి పార్టీ జిల్లా ప్రెస్ మీట్ కార్యక్రమాన్ని పట్టణంలోనీ శ్రీ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సర్ కార్యక్రమంపై తీవ్ర దుష్ప్రచారం చేస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఓటు రాకుండా ఉన్నారో ఒక్కరిని చూపించండనీ సవాల్ విసిరారు. ఇది దొంగ ఓటును తీసేసే కార్యక్రమం తప్ప ఓటు హక్కును తీసేసే కార్యక్రమం కాదన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్లు గౌడ్ మాట్లాడుతూ సర్ కార్యక్రమం అంటే చనిపోయిన ఓట్లు తీసేయడం రెండు జాగల్లో ఉన్న ఓట్లు తీసేయడం తప్ప భారతీయ పౌరుడైన ఏ ఒక్కరూ ఓటు తీసే ప్రక్రియ కాదన్నారు. ఇది ముందుగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలుసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆలోచన విధానాన్ని మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా ప్యానలిస్ట్ తుల ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం అశోక్, ఎక్స్ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు అక్కల రమేష్, పట్టి వెంకటకృష్ణ, పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, మందమర్రి రూరల్ అధ్యక్షుడు గిర్నాటి జనార్ధన్, సీనియర్ నాయకులు డి.వి దీక్షితులు, జిల్లా కార్యదర్శి సంతోష్, సంజీవరావు, జిల్లా అధికార ప్రతినిధి బంగారు వేణు, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు గీతం శివకృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు జిల్లా గిరిజన మోర్చా ప్రేమ్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యుడు పోతునూరు రాజేందర్, సీనియర్ నాయకులు రాజమల్లన్న, రొడ్డ మోహన్, పట్టణ ప్రధాన కార్యదర్శి శనిగారపు శ్రీనివాస్, వినయ్, పట్టణ యువమోర్చా అధ్యక్షుడు జక్కుల మహేష్, గుర్ల భూపతి, గాదె రాములు, సత్యంబాబు, ప్రవీణ్, సత్యనారాయణ, నగేష్, పారుపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ముస్తాబాద్ ను కరువు మండలం గా ప్రకటించాలని బీజేపీ నిరసన

- తహసీల్దార్ కు వినతిపత్రం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -28(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలాన్ని కరువు మండలం ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యం లో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు తదనంతరం తహసీల్దార్ కు మెమొరాండం అందచేసారుమండలంలో సరైన వర్షాలు లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ముస్తాబాద్ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంట నష్టంతో ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని సొళ్ళ క్రాంతి హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు

హైదరాబాద్‌లో ఉష్కేల్వర్ నాగేష్‌ను పరామర్శించిన సిర్పూర్ సర్పంచ్ గజానన్ పటేల్



మద్నూర్ / అక్టోబర్ 28 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

సిర్పూర్ గ్రామానికి చెందిన ఉష్కేల్వర్ నాగేష్‌ను హైదరాబాద్‌లో పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న సిర్పూర్ గ్రామ సర్పంచ్ గజానన్ పటేల్ మానవీయతను చాటుకున్నారు.గ్రామానికి చెందిన నాగేష్‌ను హైదరాబాద్‌లో కలిసిన సర్పంచ్ గజానన్ పటేల్, ఆయనతో ఆప్యాయంగా మాట్లాడి ప్రస్తుత పరిస్థితిని తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, అవసరమైన సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ, వారికి అందుబాటులో ఉండటమే తన బాధ్యత అని ఈ సందర్భంగా ఆయన చాటిచెప్పారు.

ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు గజానన్ పటేల్

గ్రామ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, వారి సమస్యలు, అవసరాల పట్ల స్పందించే నాయకుడిగా సర్పంచ్ గజానన్ పటేల్ వ్యవహరిస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. గ్రామానికి చెందిన వ్యక్తిని హైదరాబాద్‌లో స్వయంగా కలిసి పరామర్శించడం ఆయనకు ప్రజల పట్ల ఉన్న ఆప్యాయతను, బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రజాప్రతినిధిగా గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల యోగక్షేమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలుస్తూ, ఆప్యాయతతో పలకరించే నాయకత్వం గ్రామ ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతుంది.

మారెమ్మ తల్లి ఆశీస్సులు..మా శీనన్నపై ఎల్లవేళలా ఉండాలి..

- ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

ఖమ్మం రూరల్: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం రెడ్డిపల్లి గ్రామంలోని మారెమ్మ తల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ అమ్మవారి ఆశీస్సులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.పేదల పెన్నిధిగా, బడుగు బలహీన వర్గాలకు కొండంత అండగా నిలుస్తూ.. ఆపదలో ఉన్నవారికి 'అన్నా.. అంటే నేనున్నా' అంటూ భరోసానిచ్చే శీనన్నకు అమ్మవారి చల్లని దీవెనలు అందించాలని ప్రార్థించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు..

- శీలం కోటారెడ్డి శివ పార్వతి దంపతుల ఆధ్వర్యంలో
- రామానుజవరం లో పొంగులేటి శ్రీనన్న జన్మదిన వేడుకలు..
- వివిధ రకాల 500 పండ్ల మొక్కలను నాటించి,
- తన అభిమానాన్ని చాటుకున్న ..
- రామానుజవరం మాజీ సర్పంచ్ దంపతులు..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్,28 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని రామానుజవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖ ల పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం రామానుజవరం మాజీ సర్పంచ్ దంపతులు శీలం కోటారెడ్డి శివపార్వతిల ఆధ్వర్యంలో సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామస్తులు యువతీ, యువకులు , ఆధ్వర్యంలో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం:- కడియం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన సుమారుగాఐదువందల (500) పైగా వివిధ రకాల పండ్ల మొక్కలను గ్రామంలో నాటి, సంరక్షించి పొంగులేటి శ్రీనన్న జన్మదిన సందర్భంగా గుర్తుగా ఉండాలని మాజీ సర్పంచులు శీలం కోటారెడ్డి శివపార్వతి దంపతులు గ్రామస్తులు అభిమానులు చే పండ్ల మొక్కలను నాటించారు.స్వీట్లు పంపిణీ కార్యక్రమం జరిగినది..ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువతీ యువకులు పాల్గొన్నారు..

గోవర్ధనగిరిలో గేదెలతో పాటు ఆవుల అపహరణ

- రూ.3. లక్షల నష్టం

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 28: వ్యవసాయ భూమి వద్ద ఉన్న పశువుల కొట్టంలో కట్టేసిన రెండు గేదెలతో పాటు రెండు ఆవులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయిన సంఘటన మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో మం గళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గోవర్ధనగిరి గ్రామ శివారు వేణుగోపాలస్వామి తండా సమీపంలో జిట్టే రాజుకు ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన పశువుల కొట్టంలో వ సంగళవారం సాయంత్రం సుమారు రూ.2 లక్షల విలువ గల రెండు పాడి గేదెలను, సుమారు రూ.లక్షవిలువ గల రెండు పాడి ఆవులను కట్టేసి జిట్టే రాజు ఇంటికి వెళ్లాడు. ఎప్పటిలాగే బుధవారం ఉదయం పశువుల కొట్టం వద్దకు వచ్చిన రాజుకు రెండు గేదేలతో పాటు రెండు ఆవులు కనిపించ లేదు. దీంతో సుమారు రూ.3.0 లక్షల విలువైన రెండు గేదెలు, రెండు ఆవులను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకపోయారని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ మోదుగు భరత్ ఆధ్వర్యంలో పోలీసులు బుధవారం పశువుల కొట్టం, పరిసర ప్రాంతాలను సందర్శించి దొంగతనం జరిగిన తీరుపై పరిశీలించారు, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై భరత్ తెలిపారు

ఈ-వ్యర్థాల సేకరణతో పాటు నిర్వహణపై అవగాహన కార్యక్రమం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 28: పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా మండలంలోని వెల్ది మోడల్ స్కూల్లో ఈ-వ్యర్థాల సేకరణతో పాటు నిర్వహణపై విద్యార్థులకు ఉపాధ్యాయులు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ పరికరాల నుంచి వెలువడే ఈ-వ్యర్థాలను నిర్ల క్ష్యంగా పడేయకుండా, వాటిని సక్రమంగా సేకరించి శాస్త్రీయ పద్ధతుల్లో పారవేయడం ద్వారా పర్యావరణాన్ని, ప్రజారోగ్యాన్ని కాపాడవచ్చునని అన్నారు. అనంతరం ఈ-వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థులకు రాత పూర్వక క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ఈకో క్లబ్ ఇన్చార్జీ కందగట్ల గణేష్, సైన్స్ ఉపాధ్యాయురాలు వసంత మాధురి తదితరులు పాల్గొన్నారు

ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- అజీమ్ లాలా
- ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి
- నవంబర్ 1న ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో కార్యక్రమం
- కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు అజీమ్ లాలా పిలుపు

మద్నూర్ / అక్టోబర్ 28 (అక్షరం న్యూస్ -- కామారెడ్డి):

ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు నవంబర్ 1న ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో నిర్వహించనున్న 'చలో ఢిల్లీ -- ఎగైనెస్ట్ ఓట్ చోరీ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు అజీమ్ లాలా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్ను విడుదల చేసిన సందర్భంగా అజీమ్ లాలా మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి పౌరుడి ఓటుకు సమాన ప్రాధాన్యత ఉండాలని పేర్కొన్నారు.

ఓటు హక్కును కాపాడుకోవడం అందరి బాధ్యత

దేశ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికల ప్రక్రియ పునాదిగా నిలుస్తుందని అజీమ్ లాలా అన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్ర తి



ఒక్కరూ చైతన్యవంతులు కావాలని అభిప్రాయపడ్డారు.ఓటు చోరీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

రాజ్యాంగ విలువలను కాపాడటం, ప్రజల హక్కుల కోసం పోరాడటం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యాలని అజీమ్ లాలా పేర్కొన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు పార్టీ కృషి చేస్తోందని అన్నారు.ప్రజల గొంతుకను వినిపించేందుకు, ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు అవసరమని అభిప్రాయపడ్డారు.

మైనారిటీల హక్కుల పరిరక్షణకు కృషి

మైనారిటీ వర్గాల అభ్యున్నతి, సమాన అవకాశాలు, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అజీమ్ లాలా పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉండి ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని కోరారు.

కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, మైనారిటీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.

నవంబర్ 1న చలో ఢిల్లీ కార్యక్రమం

పోస్టర్లో పేర్కొన్న వివరాల ప్రకారం నవంబర్ 1న ఢిల్లీలోని రామ్లీలా మైదానంలో 'చలో ఢిల్లీ' కార్యక్రమం జరగనుంది. ప్రజాస్వామ్య పరిరక్షణకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని అజీమ్ లాలా పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు విలువను గుర్తించాలని, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఐక్యంగా ముందుకు రావాలని అజీమ్ లాలా కోరారు.

బీసీలకు రాజ్యాధికారం..మున్నూరు కాపుల హక్కుల పోరాటం





- మున్నురుకాపు రాష్ట్ర అధ్యక్షులు పుట్టం పురుషోత్తమరావు

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

సామాజికంగా, ఆర్థికంగా, విద్యపరంగా

బీసీలను పాలక వర్గాలు అణచి వేస్తున్నాయని మున్నురుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులుపుట్టం పురుషోత్తమరావు ఆవేదన వ్యక్తంచేశారు.ఖమ్మంలోని మున్నురుకాపు హాస్టల్ ప్రాంగణం లో బుధవారం జరిగిన జిల్లా కార్యవర్గ,అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ...రాష్ట్రంలో బీసీల ఎడల ప్రభుత్వం అణచి వేసే ధోరణిని అవలంభిస్తోందని విమర్శించారు. ఎన్నికలు వచ్చినప్పుడు బీసీల జపం చేస్తారని,అధికారాన్ని పంచుకునే క్రమంలో తమకు ప్రాతినిధ్యం ఎక్కడ కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిలలో 22 శాతం మున్నురుకాపు లు ఉన్నారని తక్కువ శాతంగా ఉన్నారని చూపించే కుట్ర జరగడంపై ధ్వజమెత్తారు.బీసీలను ఓటు బ్యాంకుగా చూసే రాజకీయాలకు ఇకనైనా పాలక వర్గాలు ముగింపు పలకాలని హితవుపలికారు.రాష్ట్ర మంత్రి వర్గంలో ఒక్కరికైనా మున్నురుకాపు లకు అవకాశం కల్పించక పోవడం తమను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓట్లు మావి,కష్టాలు మావి...ప్రజాస్వామ్యం లో మా పాత్ర చైతన్యవంతమైనది.నిర్ణయాధికారంలో మాత్రం జనాభా ప్రతిపాదికన వాటా ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.మున్నురుకాపు లు ఐక్యతతో ఉండి,బీసీల హక్కుల సాధన కోసం ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం అంటే పదవులు మాత్రమే కాదని,ప్రభుత్వ విధానాల్లో మన గొంతుకను వినిపించడం.బీసీలకు న్యాయం జరిగేలా వ్యవస్థలో ప్రాతినిధ్యం సాధించడమేనని పేర్కొన్నారు.

కార్యవర్గ నిర్ణయాలు...

రానున్న ఎన్నికల్లో

ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవిని బీసీలకు కేటాయించాలి.అందుకు గాను మెజార్టీ డివిజన్లను బిసిలకు కేటాయించాలి.

జిల్లా,మండల,గ్రామీణ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయాలి.

యువత,మహిళలు,విద్యార్థులను సంఘా కార్యకలాపాల్లో పాల్గొనేలా చూడాలి.

బీసీ సంఘాల్లో సమన్వయం పెంచి,హక్కుల సాధన కోసం ఉద్యమించాలి.

ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేసేలా కృషి చేయాలి.

భవిష్యత్తులో బీసీ సంఘాలన్నింటితో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి...బీసీల

సమస్యలపై పోరాడాలని తీర్మానించారు.

నవంబర్ 15న ఖమ్మంలోని చెరుకూరి మామిడి తోటలో జరగబోయే మున్నురుకాపు జిల్లా వన మహా సమారాధనను విజయవంతం చేయాలని తీర్మానంలో పేర్కొన్నారు.జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తా సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,రాష్ట్ర కార్యదర్శి ఆవుల రామారావు,కోశాధికారి కంచి సత్యనారాయణ,జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం,ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పగడాల మంజుల,గౌరవ సలహాదారు పార నాగేశ్వరరావు, పొదిలా రవి కుమార్,పసుపులేటి నాసరయ్య,జిల్లా కోశాధికారి మడూరి పూర్ణచందర్ రావు,జిల్లా యూత్ అధ్యక్షులు తోట రమేష్,పట్టణ అధ్యక్షులు పార ఉదయ్ కుమార్,పట్టణ

కార్యదర్శి తోట వీరభద్రం,గౌరవ అధ్యక్షులు సాయికృష్ణ, మున్నారుకాపు సంఘం నాయకులు రమాదేవి,వెంకటేశ్వరరావు, ఆళ్ల కృష్ణ,మేకల నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

కుర్లాలో ఎమ్మెల్యే కాంతారావును కలసిన డోంగ్లీ మండల ప్రజాప్రతినిధులు

మద్నూర్ / అక్టోబర్ 28(అక్షరం న్యూస్ - కామారెడ్డి)

డోంగ్లీ మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్లా గ్రామంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కాంతారావుతో భేటీ అయ్యారు.

ఘన స్వాగతం -- సన్మానం

కుర్లా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కాంతారావుకు డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానాన్ దేశాయ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి: ఎమ్మెల్యే కాంతారావు

ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాంతారావు ప్రజాప్రతినిధులు, క్రియాశీల నాయకులతో పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?ప్రభుత్వ పథకాల ప్రచారం: కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, రాష్ట్రంలో అమలువుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.?ఇందిరమ్మ ఇళ్లు ఉ రేషన్ కార్డులు: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, నూతన రేషన్ కార్డుల మంజూరు వంటి సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని సూచించారు.?మౌలిక వసతుల కల్పన: గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి మౌలిక వసతులు, ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలని స్థానిక సర్పంచులకు ఆదేశించారు. గ్రామ పంచాయతీల ద్వారా నిరంతరం సేవలు అందిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.?సమావేశం అనంతరం గ్రామ గ్రామాల నుండి వచ్చిన



ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే కాంతారావు స్వయంగా మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

పాల్గొన్న ముఖ్య నాయకులు ఉ ప్రజాప్రతినిధులు

ఈ కార్యక్రమంలో డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజానాన్ దేశాయ్, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్ పటేల్ బాచవార్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ యునుస్ పటేల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు అజీమ్ లాలా, డోంగ్లీ మండల సర్పంచులు, , సీనియర్ కాంగ్రెస్ నాయకులు చౌలవార్ హన్మాండ్లు స్వామి, సంతోష్ మేస్త్రి , ఉమాకాంత్ పటేల్ (మాధన్ హిప్పరగా), కృష్ణ పటేల్ రౌత్వార్, ధనంజయ్, దిన్ దయాల్, ఉమాకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతే రక్షణ.. అవగాహనే ఆయుధం!..

- మోసాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి
- యువత భద్రతే లక్ష్యం.. నేరాల నివారణే ధ్యేయం



సూర్యాపేట నేరేడుచర్ల, అక్టోబర్ 28:అక్షరం న్యూస్

నేటి సమాజంలో యువత, మహిళలు, విద్యార్థులు అంతర్జాల మోసాల పట్ల అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండటం ద్వారా నేరాలను అరికట్టవచ్చని బుధవారం నేరేడుచర్ల పోలీసు ఉపనిరీక్షకుడు సీహెచ్ గోపాల్‌రెడ్డి అన్నారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని శ్రీవాణి ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాల మోసాలు, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చరవాణుల వినియోగంలో వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవాలని సూచించారు. అనవసరమైన సమాచారాన్ని, వ్యక్తిగత చిత్రాలను ఇతరులతో పంచుకోవడం వల్ల ఎదురయ్యే ప్రమాదాలను వివరించారు. అంతర్జాల మోసానికి గురైతే వెంటనే 1930 నంబరుకు ఫోన్ చేయాలని తెలిపారు. మహిళలు, విద్యార్థినులు అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ పిలుపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వేధింపులకు గురైతే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.సామాజిక మాధ్యమాల్లోని ఖాతాలకు భద్రతా ఏర్పాట్లు చేసుకోవడం ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవచ్చని వివరించారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, క్షణికమైన ఆనందం కోసం తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.అలాగే, మైనర్లు వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు ప్రయాణించడం, శిరస్త్రాణం ధరించకుండా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను వివరించారు. ప్రతి ఒక్కరూ రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు కొణతం సీతారామరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు డి.వి.చారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణలో... ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి ..

- ప్రిన్సిపాల్ నవీన జ్యోతి



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

మానవాళి ముప్పుగా మారబోతున్న పర్యావరణ విద్వాంసాన్ని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ,వైరా పట్టణ లోని స్థానికప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఎకో క్లబ్ ఫర్ మిషన్ లైఫ్‌లి , కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ వ్యర్థాలలి అవగాహన సేకరణ ,బాధ్యతాయుతమైన ,డిస్పోజలు డే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఇండ్ల నుంచి పనికిరాని ఎలక్ట్రానిక్ వస్తువులు సెల్ఫోన్ బ్యాటరీలు మొదలైన వస్తువులను ప్రత్యేకమైన బాక్సులలో వేయటం జరిగింది ఈ బాక్సులను ఈరోజు సాయంత్రం సంబంధిత మండల విద్యాశాఖ అధికారులకు అందజేస్తామని కళాశాల ఎకో క్లబ్ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎకో క్లబ్బ్ సభ్యులు ఉ అధ్యాపకులు, జి సుధాకర్, డాక్టర్ కోప్పిశెట్టి సురేష్, వై కవిత ,ఎంవి శ్రీనివాస్ రావు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు

అర్నబ్ తుఫాన్ ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి..

- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి ఆదేశాలు..
- భారీ వర్షాలు, ఈదురుగాలుల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టండి ..
- పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచనలు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)



ఖమ్మం: బంగాళాఖాతం లో కొనసాగుతున్న తీవ్ర తుఫాన్ అర్నబ్ ప్రభావంతో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. తుఫాన్ ప్రభావంతో ఈదురుగాలుల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ మేరకు బుధవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి.. వాతావరణ పరిస్థితులపై ఆరా తీశారు. రెండు జిల్లాల్లోనూ అప్రమత్తంగా ఉండి, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.తుఫాన్ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని, సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ముందస్తు ఏర్పాట్లు చేయాలని, పరిస్థితులకు అనుగుణంగా తక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు.

ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని

ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన

- జనగామలో పాలంబడి కార్యక్రమం.. శాస్త్రీయ సాగు పద్ధతులపై రైతులకు సూచనలు

జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ :

జనగామ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రధాన శాస్త్రవేత్త సంపత్, కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) శాస్త్రవేత్తలు హాజరై రైతులకు వరి సాగులో పాటించాల్సిన శాస్త్రీయ, ఆధునిక యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు.వరి పంట సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. పంట దశలను బట్టి ఎరువులను సమతుల్యంగా వినియోగించడం, నీటి యాజమాన్యాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, పంట ఎదుగుదలను నిరంతరం పరిశీలించడం వంటి అంశాలను వివరించారు. ప్రస్తుత సీజన్‌లో వరి పంటకు ఆశించే వివిధ రకాల చీడపీడలు, తెగుళ్లను తొలిదశలోనే గుర్తించి, వ్యవసాయ నిపుణుల సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. పురుగుమందులను అవసరమైనప్పుడు, సిఫారసు చేసిన మోతాదులోనే వినియోగించాలని సూచించారు. పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా వివరించారు.



ప్రత్యామ్నాయ పంటల సాగుతో మేలు

ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు సంభవించే అవకాశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. నీటి లభ్యత, నేల స్వభావం, స్థానిక వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరికి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగును పరిశీలించాలని తెలిపారు. మినుము, పెసర, శనగ, వేరుశనగ, మొక్కజొన్న, జొన్న, నువ్వులు, పొద్దుతిరుగుడు వంటి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించు కునే అవకాశాలు న్నాయని వివరించారు. పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక, సాగు ప్రణాళిక రూపొందించు కోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జనగామ కార్పొరేటర్ తోకల శ్యామణి రమేష్, కేవీకే శాస్త్రవేత్తలు, మండల వ్యవసాయ అధికారి కె. ప్రకాష్, వ్యవసాయ విస్తరణ అధికారి యోజన, అభ్యుదయ రైతులు, యువ రైతులు పాల్గొన్నారు.

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం...

- జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ శ్రీ దేవసేన
- క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలి..
- ఈఆర్ఓ లతో ఎలక్టోరల్ రోల్ పై సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్/కూసుమంచి/అక్టోబర్28 (అక్షరం న్యూస్)

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన తెలిపారు.బుధవారం కూసుమంచి ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఈఆర్ఓ లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. శ్రీ దేవసేన మాట్లాడుతూ ఎలక్టోరల్ తయారు ఎన్నికల ముఖ్య ఘట్టమని అన్నారు. ఎలక్టోరల్ ప్రక్రియలో స్వీకరించిన ఫారం 6, 6 ఏ, 7, 8 ల పరిష్కార ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి, ఈఆర్ఓ ల తనిఖీలు చేయాలన్నారు. ఎన్ఆర్ఐ ల నుండి వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. బూత్ స్థాయి అధికారులతో డోర్ టు డోర్ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సవరణలు ఎలక్టోరల్ రోల్ చేయాలన్నారు.రోల్ డాటా బేస్ లో మార్క్డ్ ఓటర్ల గుర్తింపు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక చేర్పులు, అత్యధిక తొలగింపులు చేసిన 20 పోలింగ్ కేంద్రాలను ప్రతి నియోజకవర్గంలో పునఃపరిశీలన చేయాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ సక్రమంగా చేయాలన్నారు. హియరింగ్ ప్రక్రియకు తగిన సమయం ఇవ్వాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి రికార్డు భద్రపరచాలన్నారు. సరిహద్దు జిల్లాల వద్ద ద్వంద నమోదులు తనిఖీ చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీపై దృష్టి పెట్టాలన్నారు. ప్రింట్ అయి వచ్చిన కార్డులను సంబంధిత ఓటర్లకు చేరేలా చూడాలన్నారు.



యువ ఓటర్ల నమోదు పట్ల దృష్టి సారించాలన్నారు. ఓటర్ల ఫిర్యాదుల పరిష్కారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఖచ్చితమైన ఎలక్టోరల్ రోల్ రూపకల్పనకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ తెలిపారుసమీక్షలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 5 శాసనసభ నియోజకవర్గాలు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఉన్నాయని, దీనికి సంబంధించి 29 మంది ఏఈఆర్ఓలు, 88 మంది అదనపు ఏఈఆర్ఓలు, 148 మంది సూపర్‌వైజర్లు, 1,479 మంది బీఎల్ఓలు బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య 10,85,927 ఉండగా, జెండర్ రేషియో 1069గా, ఈపీ రేషియో 688గా నమోదైందని, అలాగే ఎపిక్ కవరేజ్ 99.99% పూర్తయిందని వివరించారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లు 11,596 మంది, 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 9,111 మంది, 23,588 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ద్వారా అదనంగా 19 కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 1,479కు చేరిందని తెలిపారు.ఎలక్టోరల్ రివిజన్ లో 53 దరఖాస్తులు ఎన్ఆర్ఐ ల నుండి అందాయన్నారు. ఫారం 6 లు 2042, ఫారం 6 ఏ లు 41, ఫారం 7 లు 153, ఫారం 8 లు 1936 మొత్తంగా 4172 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, పరిష్కారానికి చర్యలు వేగవంతం చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నిర్ణీత గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఎస్టీసీ సదానందం, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, కూసుమంచి తహసీల్దార్ సైదులు, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ జయచంద్ర, ఎన్నికల డిటి అన్సారీ, నాయబ్ తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పండితాపురంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు..

- కేక్ కట్ చేసిన మల్లిబాబు యాదవ్, ధనియాకుల హనుమంతరావు..

ఖమ్మం/ వైరా అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత లో పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదినం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పి ఎస్ ఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, తదితరులు పాల్గొని భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మాట ఇస్తే తప్పకుండా ఆరు నూరైనా పిలిస్తే ఎక్కడ ఉన్నా నేనున్నానంటూ వచ్చే మంచి మనసున్న పొంగులేటి శీనన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకంగా ఉంటూ పేద ప్రజల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇండ్లు, రైతుల కోసం భూభారతి లాంటి ఎన్నో వినూత్న పథకాలు తీసుకొచ్చి అమలు చేస్తున్న ఘనత వారికే దక్కిందని, పదిమంది బాగుకోసం తపనపడే మంచి హృదయం గల వ్యక్తి నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని, ఆ భగవంతుని కోరుకుంటున్నట్లు మల్లి బాబు యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పొంగులేటికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధనియాకుల మాధవరావు, కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పు గండ్ల వీరభద్రం, శీలం పుల్లయ్య, గుగులోతు రవి, చల్ల మల్లయ్య, బండి ఉపేందర్ మొగిలి



శ్రీను, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బాదావత్ నాగరాజు పల్లపు ప్రతాప్,పాటిబండ్ల ప్రసాద్,అయితన బోయిన విఠల్ రావు, బానోత్ లక్ష్మ, దేరంగుల తిరపయ్య, తురక బిక్షం దేరంగుల రామారావు, ఎస్ కే సొందు, పగిడిపల్లి రాములు, మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

కొత్తగూడానికి కొత్త కోతి

మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

మహబూబాబాద్: కొత్తగూడ మండల పరిసర ప్రాంతాల్లో ఒక కొత్త రకం కోతి సంచరిస్తోంది. సాధారణంగా మన ప్రాంతాల్లో కనిపించే కోతులతో పోలిస్తే.. దీని శారీరక రూపురేఖలు చాలా విభిన్నంగా ఉన్నాయి.దీని శరీర రంగు, ముఖ కవళికలు వేరుగా ఉండటంతో పాటు, తోక చాలా పొడవుగా ఉంది.అయితే, ఈ కొత్త రకం కోతి ఇక్కడికి ఎలా వచ్చిందనే దానిపై స్థానికంగా పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. ఇది సమీప అటవీ ప్రాంతం నుంచి వచ్చిందా....? లేక ఎవరైనా కావాలని వేరే ప్రాంతాల నుంచి వాహనంలో తీసుకొచ్చి ఇక్కడ వదిలేశారా....? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు అపరిచిత వ్యక్తులు వాహనంలో ఈ కోతిని తీసుకొచ్చి కొత్తగూడ పరిసరాల్లో వదిలివెళ్లారని స్థానికులు బలంగా అనుమానిస్తున్నారు.



ఘనంగా ఐ ఎఫ్ డబ్ల్యూ జె 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు..

- టి డబ్ల్యు జె ఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో
- ఘనంగా ఐ ఎఫ్ డబ్ల్యూ జె 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు..
- అధ్యక్ష, కార్యదర్శులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్.
- జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఐఎఫ్‌డబ్ల్యూజే నిరంతర పోరాటం..
- ఖమ్మం అన్నం సేవా ఫౌండేషన్ లో అనాథలకు పండ్లు పంపిణీ..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య పిలుపు మేరకు జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నిరంతరం పోరాటం చేస్తోందని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ పేర్కొన్నారు. ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని, బుధవారం టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్‌లో ఫౌండేషన్ చైర్మన్ రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు అన్నం శ్రీనివాసరావు ను షాలవతో సత్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, అనాథలకు, పేదలకు, పండ్లు పంపిణీ చేశారు. అలాగే మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నానబాల రామకృష్ణ మాట్లాడుతూ, 1950 అక్టోబర్ 28న ఢిల్లీలో స్థాపించబడిన ఐఎఫ్‌డబ్ల్యూజే తొలి అధ్యక్షుడి గా ఏం.చలపతి రావు 5 సంవత్సరాలు కొనసాగారు. ఉపేందర్ వాజ్ పేయి స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ జర్నలిస్ట్ ఆ కాలం లో వివిధ ప్రాంతీయ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ లను కలుపుకొని ఈ కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇది భారత దేశంలో మీడియా రంగం లో పని చేస్తున్న ఉద్యోగుల హక్కుల పరిరక్షణ కోసం ఏర్పడిన మొట్ట మొదటి అతి పెద్ద జాతీయ స్థాయి ట్రేడ్ యూనియన్ అంటూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం విశేషంగా కృషి చేస్తోందన్నారు. జర్నలిస్టులు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల పరిరక్షణకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, పెన్షన్లు, అక్రెడిటేషన్ కార్డు లు, రైల్వే పాసుల కొరకు ఫెడరేషన్ గల్లి నుండి ఢిల్లీ వరకు పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్ మాట్లాడుతూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సేవలు సమాజానికి ఎంతో అవసరమన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, వృత్తి స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. వ్యవస్థాపక దినోత్సవాన్ని సామాజిక సేవా కార్యక్రమాలతో నిర్వహించడం సంతోషకరమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు పేదలకు సేవ చేయడం, పర్యావరణాన్ని కాపాడడం వంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి తమ వంతు సహకారం అందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ హెచ్-2843 జిల్లా ఉపాధ్యక్షులు లింగాల రామ్మూర్తి గౌడ్, కందనబోయిన నాగ కృష్ణ,కోశాధికారి వేములకొండ రమేష్, మామిడాల వీరబాబు, ఇసి మెంబర్ ఎలిశెట్టి రామకృష్ణ బాబు, నేషనల్ కౌన్సిల్ మెంబర్ ఎలుగోటి వెంకట్, కప్పల మధు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ నల్లా రాకేష్, గుజ్జు గోపాల కృష్ణ, బంక మధు, టీబిజెఏ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కాసోజు, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్ మరియు చిన్నంశెట్టి రాంబాబు, షేక్ మీరా, ఆముదాల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు..

- భారీ కేకుతో మంత్రి పొంగులేటి పై అభిమానం చాటుకున్న..
- పొంగులేటి ముఖ్య అనుచరుడు తుమ్మలపల్లి రమేష్



ఖమ్మం/తల్లాడ టౌన్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా అంచలంచెలుగా ఎదిగి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కొనసాగుతున్న పొంగులేటి రాజకీయ ప్రస్థానాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు.భారీ కేకుతో తన అభిమానాన్ని చాటుకున్న మంత్రి పొంగులేటి ముఖ్య అనుచరుడు తుమ్మలపల్లి రమేష్అన్నారుగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు తుమ్మలపల్లి రమేష్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోటోతో ఉన్న భారీ కేకును తెచ్చి తన అభిమానాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మొదటి రాజకీయ ప్రస్థానం నుంచి తన అనుచరుడు గానే కొనసాగుతూ రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మారెడ్డి, ఉపాధ్యక్షుడు తాళ్ల జోసెఫ్ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దూండేటి వీరారెడ్డి, గోవిందు శీను,మాజీ ఉప సర్పంచ ఎర్రి నరసింహారావు, బిసి సెల్ మండల అధ్యక్షుడు కోడూరి రాము,జిల్లా కమిటీ ముఖ్య నాయకులు తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు, సర్పంచులు ఉప సర్పంచులు కార్యకర్తలు అనుబంధం సంఘాల నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు భారీగా పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు..



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు ..వైరా: తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మాజీ మార్క్‌ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ , టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు , వైరా మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్ , జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టపల్లి నాగి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంసెట్టి సీతారాములు పాల్గొని కేక్ కట్ చేసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ ధీరావత్ వెంకటేశ్వర్లు, 1వ వార్డు కౌన్సిలర్ మోరు శ్రీకాంత్, 20వ వార్డు మాజీ కౌన్సిలర్ గుగులోత్ లక్ష్మీబాయి, జాలాది రామకృష్ణ, రేచర్ల సత్యం, పర్స రవి,తెలంగాణ ఎన్ఎస్‌యూఐ జాయింట్ సెక్రటరీ వేముల శ్రీనాథ్, బుడిగి వెంకన్న, మోదుగు లక్ష్మయ్య,పమ్మిదాను,జీవరత్నం,రామకృష్ణ,హనుమ,వెంకట్ ఎధునూరి శ్రీను (బుజ్జి), నాల్ల రమేష్, జాకబ్, వాసు రెడ్డి ,మహేష్,యూత్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సాయి, వడ్లమాని నిఖిల్, పఠాన్ జాన్‌పాషా, సాయి (ఆర్‌సీ) రాజేష్, బబ్లు, ప్రేమ్, మహేష్, ఆసిఫ్, విజయ్, నాని, చక్రి, ఉపేందర్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి/ అక్టోబర్ 28 /అక్షరం న్యూస్:

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను ములకలపల్లి మండలం రాజుపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు బత్తుల అంజి, ములకలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యండి. జహీరుద్దీన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా మంత్రి తనదైన శైలిలో సేవలందిస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖ ద్వారా పాలనను ప్రజలకు చేరువ చేయడం, గృహ నిర్మాణ శాఖ ద్వారా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మంత్రి మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కొర్సా చంద్రలేఖ, కుంజా వినోద్, మడకం రవి, కుంజా రవి మాజీ సర్పంచ్ పత్తిలాల్, వివిధ వార్డుల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలు చెప్పిన వెంటనే స్పందించి, ప్రజల సమస్యల పరిష్కారం..

- 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు
- లాలాపురం రోడ్ లో చెట్లు తొలగింపు...
- 20 వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు
- మున్సిపల్ చైర్మన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ లకు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు ..



ఖమ్మం/ వైరా టౌన్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

20వ వార్డు శాంతినగర్ నుండి లాలాపురం

రోడ్లో ప్రమాదకరంగా దట్టంగా పెరిగిన పిచ్చి మొక్కలు రోడ్డుకు ఇరువైపులా రోడ్డును పూర్తిగా కమ్మేసి పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగాయి.. ముఖ్యంగా మూలమలుపులు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకుండా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఈ విషయాన్ని 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి, 20 వ వార్డ్ శాంతి నగర్ నుండి లాలాపురం వెళ్లే రోడ్ కి ఇరువైపులా చెట్లు పెరిగి రోడ్ పై వెళ్లే వాహనాలకు, ఇబ్బందిగా మారటం తో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ఉండరు వరలక్ష్మి శ్యాంబాబు వెంటనే స్పందించి మున్సిపాలిటీ నుండి జేసీబీ ని రప్పించి వాటిని తొలగించడం జరిగింది . ఈ కార్యక్రమంలో వాంకుడోత్ బికియా,పండు, దుర్గా నాయక్, మచ్చ రామారావు, పాల్గొన్నారు.సమస్య ని వెంటనే పరిష్కరించిన 20వ వార్డు కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు లకు వైరా మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళికృష్ణ లకు, వాహనదారులు ప్రజలు వార్డ్ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.

శీనన్న జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని, కాంగ్రెస్ శ్రేణుల విస్తృత సేవా కార్యక్రమాలు..

- ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో రక్తదానం, అన్నదాన కార్యక్రమాలు..



ఖమ్మం/ సాఫ్ట్ రిపోర్టర్ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

ఖమ్మం/కూసుమంచి: రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఖమ్మం, కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయాల్లో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకొన్నారు. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టి అభిమానాన్ని చాటుకున్నారు.

తల సేమియా బాధితుల కోసం రక్తదానం..

ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, సీనియర్ న్యాయవాది ముదిరెడ్డి నిరంజన్‌రెడ్డి తదితరులు కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం తలసేమియా బాధితులకు ఉపయోగపడేలా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో 130 మంది రక్తదానం చేశారు. దాదాపు వెయ్యి మందికి అన్నదానం చేశారు.కూసుమంచిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలోనూ..: కాంగ్రెస్ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకొన్నారు. క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 100 మంది రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం

ఈ సందర్భంగా ఖమ్మం, కూసుమంచి లలో జరిగిన కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రజానాయకుడని కొనియాడారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కృషి చేస్తుండటంతో రాష్ట్రవ్యాప్తంగా 'ఇందిరమ్మ ఇళ్ల శీనన్న'గా గుర్తింపు పొందారని హర్షం వ్యక్తం చేశారు. జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్యాంపు కార్యాలయాల వద్ద అభిమానులు 'జై శీనన్న' నినాదాలతో సందడి చేశారు.

ఖమ్మంలో నిర్వహించిన కార్యక్రమంలో.. కాంగ్రెస్ నాయకులు మద్ది శ్రీనివాసరెడ్డి, ఉమ్మినేని కృష్ణ, పైడిమర్ల అశోక్‌రెడ్డి, లింగాల రవికుమార్, తాళ్లూరి రాము, ఇనగిండ్ల నాగేశ్వరరావు, ఇమామ్ భాయ్, తదితరులు పాల్గొన్నారు. కూసుమంచిలో..: మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మంకెన వాసు, కార్యదర్శి హఫీజుద్దీన్, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



జ్యోతినగర్, ఎన్టీపీసీ.అక్టోబర్ 28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ : ఎన్టీపీసీ కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం ఆధ్వర్యంలో బుధవారం 29వ డివిజన్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. డివిజన్ కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.శిబిరానికి స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైద్యులు ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకొని, అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రోటీన్లు, విటమిన్లతో కూడిన పోషకాహారాన్ని పంపిణీ చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపడం ఈ శిబిరం ముఖ్య ఉద్దేశంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త పెద్దపల్లి మంజుల, ఆర్పీలు గంగారపు వనజ, సిరిపురం భారతి, వైద్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇల్లందకుంటను కరువు మండలంగా ప్రకటించాలి

●బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి డిమాండ్



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 28/అక్షరం న్యూస్: ఇల్లందకుంట మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఇల్లందకుంట మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిన జాబితాలో ఇల్లందకుంట మండలానికి చోటు కల్పించకపోవడం దురదృష్టకరమన్నారు. కరీంనగర్ జిల్లాలోనే అత్యల్ప వర్షపాతం నమోదైన మండలాల్లో ఇల్లందకుంట ముందంజలో ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే స్పందించి ఇల్లందకుంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు, ఉప్పుల రమేష్, కంకణాల రవీందర్ రెడ్డి, ఇంగ్లే ప్రభాకర్, తడిగోప్పుల రమేష్, చింతల ఐలయ్య, మట్ట పవన్ రెడ్డి, అసాల సుధాకర్, ఉప్పు దుర్గయ్య, రావుల అశోక్, తిప్పరబోయిన సమ్మయ్య, జోడు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ప్రజలకు స్పష్టత ఇవ్వాలి

● బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్)అక్టోబరు 28: మండలంలోని ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక విషయంలో పారదర్శకత లోపించిందని నిరసిస్తూ మండల కేంద్రంలోని సర్వీస్ రోడ్డుపై బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. రోడ్డుపై బీజేపీ నాయక లు బైఠాయించి ధర్నా చేయడంతో కొద్ది సేపు రాకపోకలకు అంతరాయం కలిగింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి రోడ పై ధర్నాను విరమించాలని బీజేపీ నాయకులను కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.33 ప్రకారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కమిటీల విధులు, బాధ్యతలకు అనుగుణంగా పథకం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, అర్హులైన లబ్ధిదారుల వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచి, ఎంపిక ప్రక్రియపై ప్రజలకు స్పష్టత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు, బీజేపీ మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, వల్లాల ఉపేందర్, తుమ్మలపల్లి సోమేశ్వర్, ద్యావర రాజు, నల్ల వాసుదేవ రెడ్డి, ఉడుత రంజిత్, లెక్కల దామోదర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, మహేష్, గుర్రం జంపి, రాజేష్, మన్నె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట బీసీ సంక్షేమ హాస్టల్‌కు నూతన సొంత భవనం నిర్మించాలి..

●మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి.. విద్యార్థులకు కనీస వసతులు కల్పించాలి.

●ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్



కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 28/అక్షర న్యూస్: జమ్మికుంట మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ హాస్టల్‌కు ప్రభుత్వం తక్షణమే నూతన సొంత భవనం నిర్మించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.

ఈ సందర్భంగా గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ.. హాస్టళ్లకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అరకొర వసతుల మధ్య అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వాటికి అనుగుణంగా విద్యార్థుల మెస్, కాస్మోటిక్ ఛార్జీలను ప్రభుత్వం తక్షణమే పెంచాలని డిమాండ్ చేశారు. ధరలు పెరుగుతున్నా విద్యార్థులకు అందించే ఛార్జీలను పెంచకపోవడం సరికాదన్నారు.

ఒకే గదిలో 30 మంది విద్యార్థులు.. కనీస వసతులు కరువు

జమ్మికుంట బీసీ సంక్షేమ హాస్టల్‌లో ఒకే గదిలో సుమారు 30 మంది విద్యార్థులు నిద్రించాల్సిన దుస్థితి నెలకొందని శ్రీకాంత్ తెలిపారు. కనీసం తలుపులు, కిటికీలు కూడా సక్రమంగా లేవని, విద్యార్థులకు సరిపడా గదులు, మరుగుదొడ్లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చలికాలం సమీపిస్తున్నప్పటికీ ఇప్పటివరకు విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.గత మూడేళ్లుగా జమ్మికుంటలోని సంక్షేమ హాస్టల్‌ను మూడు వేర్వేరు ప్రైవేట్ భవనాల్లోకి మార్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నప్పటికీ పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువుకునే హాస్టల్‌కు సొంత భవనం నిర్మించడంలో ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందని ప్రశ్నించారు.

విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఎందుకు?

"మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలి" అని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగంపై ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శ్రీకాంత్ ప్రశ్నించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జమ్మికుంట బీసీ సంక్షేమ హాస్టల్‌ను సందర్శించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్ తన సొంత జిల్లాలోని సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమని విమర్శించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి హాస్టల్‌కు నూతన భవనం నిర్మించడంతోపాటు మెరుగైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఎక్కడికక్కడ అడ్డుకుని నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు రత్నం సురేష్‌తో పాటు నాయకులు ఆదిత్య, నిఖిల్, మనోజ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐ యుగంలోనూ అందని 'సిగ్నల్'

ఏజెన్సీలో డిజిటల్ చీకట్లు!లి



మహబూబాబాద్ జిల్లా / గంగారం/ అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రంలో 5+ సాంకేతిక పరిజ్ఞానంతో వేగంగా దూసుకెళ్తోంది. ప్రతి చిన్న అవసరానికీ డిజిటల్ వేదికలే మూలాధారమవుతున్నాయి. అయితే మహబూబాబాద్ జిల్లా లిగంగారం మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లోలి మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తిగా భిన్నంగా ఉంది. అక్కడ కనీస సెల్ ఫోన్ సిగ్నల్ కూడా అందక గిరిజనులు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు అనునిత్యం తీవ్ర నరకయాతన అనుభవిస్తున్నారు. లిసాంకేతిక ఫలాలు అందుబాటులోకి వచ్చాయని సంబరపడాలో...! లేక కనీస కనెక్టివిటీ లేక అల్లాడిపోవాలో...!లి తెలియక స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎరువుల బుకింగ్‌కు తిప్పలు రైతులకు తప్పని వెతలు

?ప్రస్తుత కాలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సబ్సిడీలు, విత్తనాలు మరియు ఎరువుల బుకింగ్ ప్రక్రియలన్నీ ఆన్‌లైన్ మయమయ్యాయి. ఈ క్రమంలో గంగారం మండల ఏజెన్సీ రైతులకు నెట్‌వర్క్ రహిత వాతావరణం పెద్ద శాపంగా మారింది.

సమయం, ధనం వృథా

నిత్యం పొలం పనుల్లో నిమగ్నమయ్యే రైతులు, ఒక్క ఓటీపీ (ఓ్కూ) లేదా ఆన్‌లైన్ బుకింగ్ కోసం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించి పక్క గ్రామాలకో, కొండ గుట్టల పైకో వెళ్లాల్సి వస్తోంది.

లి?విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్తుపై 'నెట్‌వర్క్' దెబ్బ

?పోటీ పరీక్షల యుగంలో డిజిటల్ కనెక్టివిటీ లేకపోవడం విద్యార్థులు, ఉద్యోగార్థుల జీవితాలతో ఆడుకుంటోంది.

?నోటిఫికేషన్లు, దరఖాస్తుల సమస్య: ప్రభుత్వ ఉద్యోగ ప్రకటనలు, హాల్ టికెట్లు, ఆన్‌లైన్ దరఖాస్తుల గడువు, పరీక్షల ఫలితాలు వంటి కీలక సమాచారాన్ని సమయానికి తెలుసుకోలేకపోతున్నారు.

అవకాశాలు చేజారే ప్రమాదం:

నెట్‌వర్క్ అంతరాయం కారణంగా ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించే సమయంలో సాంకేతిక లోపాలు తలెత్తి, చివరి క్షణాల్లో అవకాశాలు చేజారిపోతున్నాయని నిరుద్యోగ యువత తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది.

డిజిటల్ విద్యకు దూరంలి

ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులు ఆన్‌లైన్ క్లాసులు, స్టడీ మెటీరియల్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి కొండలు, చెట్లెక్కి సిగ్నల్ వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొంది.

అత్యవసర వేళల్లో ఆపద్బాంధవుడు 108 కీ అందని సిగ్నల్!లి

?సిగ్నల్ కష్టాలు కేవలం సమాచార రంగానికే కాక, ప్రాణాల మీదికి తెచ్చే స్థాయికి చేరుకున్నాయి.

?వైద్య సేవల్లో విపరీతమైన జాప్యం: గర్భిణులు, ప్రమాద బాధితులు, తీవ్ర అనారోగ్యానికి గురైన వారికి తక్షణమే 108 అంబులెన్స్ సేవలు అందించాలన్నా ఫోన్ కలవని పరిస్థితి ఉంది.

అధికారుల నిర్లక్ష్యం -- నెరవేరని హామీలు

ఏజెన్సీ ప్రాంతంలో ఏళ్ల తరబడిగా నెలకొన్న ఈ సిగ్నల్ సమస్యపై గిరిజనులు, స్థానిక ప్రజలు పలుమార్లు వినతిపత్రాలు అందించినా ఫలితం లేకుండా పోయింది.

?సమస్యల పరిష్కారంలో లిఅలసత్వంలి : టెలికాం సంస్థలు, సంబంధిత ప్రభుత్వ అధికారులు తాత్కాలిక హామీలతో సరిపెడుతున్నారే తప్ప, శాశ్వత పరిష్కారం చూపడం లేదని గిరిపుత్రులు ఆరోపిస్తున్నారు.

లిడిజిటల్ ఇండియా నినాదం ఎక్కడ?:లి

ఒకవైపు ప్రతి ఒక్కరికీ డిజిటల్ సేవలు అందిస్తున్నామని చెబుతున్న గంగారం ఏజెన్సీ గ్రామాల పట్ల మౌనం వహించడం ఎంతవరకు సమంజసమని


ప్రశ్నిస్తున్నారు?లిబాధితుల డిమాండ్:

గంగారం మండలంలోని ఏజెన్సీ గ్రామాల ప్రజల కష్టాలను గుర్తించి, సంబంధిత టెలికాం అధికారులు మరియు ప్రభుత్వం తక్షణమే స్పందించాలి.?మారుమూల ప్రాంతాల్లో కొత్త సెల్ టవర్లను నిర్మించాలి.?ప్రస్తుతం ఉన్న టవర్ల ప్రసార సామర్థ్యాన్ని పెంచాలి.?రైతులు, విద్యార్థులు, సామాన్య ప్రజల అత్యవసర సేవల నిమిత్తం మౌలిక నెట్‌వర్క్ సౌకర్యాలను యుద్ధ ప్రాతిపదికన కల్పించాలి.?డిజిటల్ యుగంలో తమను కూడా భాగస్వామ్యులను చేసి, సమాన అవకాశాలు కల్పించాలని గంగారం ఏజెన్సీ ప్రాంత ప్రజలు హృదయవిదారకంగా కోరుతున్నారు.

వైరా మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

●అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులోవుంటారు..

● మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళమురళీకృష్ణ



ఖమ్మం/వైరా టౌన్ అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

అర్నబ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ తెలిపారు అధికారులు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు అందించేసూచనలు పాటించాలని ఈదురుగాలుల సమయంలో ప్రజలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్తు వైర్లు నుండి దూరంగా ఉండాలనివర్షాలు కారణంగా ఈదురుగాలలు సమయంలో ఇళ్ళల్లో ఉండాలని ఆమె సూచించారు.అవసరం లేకుండా బయటికి వెళ్ళవద్దని నీరు నిలిచిన రోడ్లు దాటవద్దని సమీపంలో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈదురు గాలుల వలన వార్డులలో ఇబ్బందున్న చెట్లు విరిగిపడిన వెంటనే మున్సిపల్ అధికారులకు దృష్టికి తీసుకురావాలని చంద్రకళ సూచించారు ఆరోగ్యపరంగా కూడా జాగ్రత్త వహించాలని ఇళ్లలో నీరు నిలవకుండా చూడాలని ఆమె పేర్కొన్నారు.

అయ్యప్ప స్వామి పీఠంకు ఉయ్యాల బహుకరించిన దాతలు

- పరవశించిన మిట్టపల్లి నూతనకల్లు
- అయ్యప్ప మాలదారులు..



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం మిట్టపల్లి నూతనకల్లు గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలధారులు అయ్యప్ప స్వామి పీఠం (పూజ మందిరం) కు బుధవారం నూతనకల్లు గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తులు వరి కొల్లి రాంబాబు, రాధ, పోలోజు వెంకటాచారి లలితలి దంపతులు సుమారుగా పదిహేను వేల రూపాయలు (15000/-) విలువచేసే టేకు తో తయారుచేసిన ఉయ్యాల ను బహుకరించారు..అనంతరం పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారుఈ కార్యక్రమంలో మిట్టపల్లి నూతనకల్లు గ్రామాల అయ్యప్ప మాలాధారులు, భక్తులు , దాతలు పాల్గొన్నారు..

బిఆర్ఎస్ కి షాక్ కాంగ్రెస్ లో భారీ చేరికలు

- అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యం ప్రభుత్వ విప్ విజయరమణారావు



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి విజయరమణారావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి సబ్బితం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చుంచు సదయ్య, మాజీ ఉపసర్పంచ్‌లు మదాసి శ్రీనివాస్, చుంచు చిన్న పెద్దులు, వార్డు సభ్యులు పులిపాక మనోజ రాజయ్య, ఇంద్ల నాగతేజశ్విని, గుమ్మడి రాజేంద్ర ప్రసాద్, ఆకుల సతీష్‌కుమార్, మాజీ వార్డు సభ్యుడు చెప్పాల రాజేశం, కాపు సంఘం అధ్యక్షుడు పేరుక పోచాలు, చుంచు సారయ్య, చుంచు సంపత్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు గ్రామాభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సమష్టిగా కృషి చేయాలని విజయరమణారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భూతగడ్డ సంపత్ సబ్బితం, రంగాపూర్ సర్పంచ్‌లు నూనె సరోజన రమేష్, గంట రమేష్, పలువురు సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

సూపర్ ఎల్‌నినో ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలి

- పెద్దపల్లి కలెక్టరేట్‌లో సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్ష
- యాసంగిలో వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్

రైతుల సంక్షేమమే లక్ష్యంగా సూపర్ ఎల్ నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు సమష్టిగా కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ఎల్ నినో పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ లో పంటల రక్షణకు ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేశామని, ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేదని, భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని తెలిపారు. యాసంగిలో వరి సాగును నివారించి తక్కువ నీటితో పండే పప్పు ధాన్యాలు, చిరు ధాన్యాలు, నూనె గింజల సాగు వైపు రైతులను మళ్లించాలని సూచించారు. రాజస్థాన్ తరహా పంటల నమూనాలను అధ్యయనం చేయాలన్నారు. రానున్న ఏడాది పాటు అన్ని ఆవాసాలకు నిరంతర తాగునీటి సరఫరా ఉండేలా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ప్రతి ప్రజాప్రతినిధి, మార్కెట్ కమిటీ చైర్మన్, సర్పంచ్ తమ ఇంటిపై సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకుని ప్రజలకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు మద్దతు ధర అందేలా పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, డీసీపీ రాంరెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీరాములు, గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్, మేయర్ మహంకాళి స్వామి తదితరులు పాల్గొన్నారు



35 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 982.562 కిలోల గంజాయి, హషీష్ ఆయిల్‌ను నిర్వీర్యం చేసిన జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ..

ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 28 (అక్షరం న్యూస్)

న్యాయస్థానం ఉత్తర్వుల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో మొత్తం 35 కేసులకు సంబంధించిన 982.562 కిలోల గంజాయి, హషీష్ ఆయిల్‌ను తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలోని ఎం/ఎస్ ఏడబ్ల్యూఎం కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రాంగణంలో 27.10.2026న పూర్తిగా నిర్వీర్యం చేసినట్లు జిల్లా ఎస్పీ, డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ రోహిత్ రాజు ఐపీఎస్ తెలిపారు.నిర్వీర్యం చేసిన మాదకద్రవ్యాల్లో 977 కిలోల 816 గ్రాముల గంజాయి, 4 కిలోల 746 గ్రాముల హషీష్ ఆయిల్ ఉన్నాయని, వీటి మొత్తం విలువ సుమారు రూ.4 కోట్ల 91 లక్షలు ఉంటుందని వెల్లడించారు.నిర్వీర్య ప్రక్రియలో పర్యావరణానికి, ప్రజారోగ్యానికి ఎలాంటి హాని కలగకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేయడమే కాకుండా వారి కుటుంబాల ఆశలను కూడా దెబ్బతీస్తుందని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని ప్రోత్సహించే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో మాదకద్రవ్యాల



నిర్మూలనకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతూ గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, క్రయవిక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ సభ్యులు, సిఐ కరుణాకర్, ఆర్ఐ నరసింహారావు, ఎస్ఐ హారిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సమిష్టిగా పోరాడుదాం

- ఫార్వర్డ్ బ్లాక్ పట్టణ కన్వీనర్ కుక్క శ్రావణ్ కుమార్



పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్

పెద్దపల్లి నియోజకవర్గ ప్రజా సమస్యలపై సమిష్టిగా కలిసి పోరాడదాం అని నూతనంగా ఎన్నికైన ఎంఐఎం పార్టీ టౌన్ అధ్యక్షులు సయ్యద్ ఉమైర్ ఉపాధ్యక్షులు లీగల్ అడ్వైజర్ ఇమ్రాన్ ,జాయింట్ సెక్రెటరీ ఎండీ మోహిద్ పాటు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ కుక్క శ్రావణ్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరికీ ఘనంగా శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండీ షఫీ, నూనె వెంకటేష్, ఎండీ.మెహరాజ్, చరణ్ తదితరులు పాల్గొన్నార

నారాయణఖేడ్‌లో బీజేపీ ఆధ్వర్యంలో మేధావుల సమావేశం

- ఓటరు జాబితాల ప్రక్షాళనతో ప్రజాస్వామ్యం మరింత బలోపేతం: మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి.



సంగారెడ్డి జిల్లా/నారాయణఖేడ్, అక్టోబర్ 28:నారాయ ణఖేడ్‌లోని వారాహి బ్యాంకెట్ హాల్‌లో బీజేపీ ఆధ్వర్యం లోమేధావులసమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణలోఎస్ఐఆర్(ఈస్ఐర్) ద్వారా అక్రమఓట్లనుతొలగించినట్లుసంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ మాజీఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించేందుకు ఎన్నికల కమిషన్ చేపడుతున్న ఎస్ఐఆర్ప్రక్రియగురించివివరించారు.అర్హులైనప్రతిఒక్కరిఓటుహక్కునుకాపాడుతూ ,అక్రమంగానమోదైన ఓట్లనుతొలగించడమే ఈప్రక్రియప్రధాన ఉద్దేశమనిపేర్కొన్నారు .ఎస్ఐఆర్ప్రక్రియపై. కాంగ్రెస్‌పార్టీ అనవసరంగారాద్ధాంతంచేస్తోందనిఆయనవి మర్శించారు. ఓటరుజాబితాలప్రక్షాళనతో ప్రజాస్వామ్యవ్యవస్థమరింతబలోపేతం ఎతంఅవుతుందని అన్నారు. ఈసమావేశంలో పలువురుమేధావులు,బీజేపీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాళేశ్వరం నీటిని ఎత్తిపోసి పంటలను కాపాడాలి

- కాంగ్రెస్ అసమార్ధ పాలనకు నిరసనగా సైకిల్ యాత్ర
- ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి

పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 28 అక్షరం న్యూస్

కాళేశ్వరం జలాలను వినియోగించి ఎండిపోతున్న పంటలను తక్షణమే కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన సైకిల్ యాత్రకు పెద్దపల్లి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి సంఘీభావం తెలిపారు. పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ రామగుండానికి చెందిన బొడ్డు రవీందర్ ఆధ్వర్యంలో మేడిగడ్డ నుండి ప్రారంభమైన ఈ యాత్రను దాసరి మమతా రెడ్డి ప్రారంభించారు. ?ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ?కాళేశ్వరం కన్నెపల్లి పంప్‌హౌస్‌లో సుమారు 2 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని



ప్రభుత్వం నీటి లభ్యతపై స్పష్టతనిచ్చి, వెంటనే సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడాలిన్నారు. ?కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టితోనే నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వ్యవసాయ రంగానికి వరప్రదాయిని ప్రాజెక్టు నిర్వహణలో రాజకీయాలు పక్కనబెట్టి రైతుల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు

?రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని పంటలు ఎండిపోతున్న వేళ రైతులకు ఉచిత విద్యుత్, సాగునీరు అందించడం ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత. అని తెలిపారు ధాన్యం కొనుగోలు, రైతుబంధు, బోనస్ హామీలను తక్షణమే అమలు చేయాలని నీటి విడుదల విషయంలో బాధ్యతల నుండి తప్పుకోకుండా క్షేత్రస్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు కాళేశ్వరం పరివాహక ప్రాంతాల్లో ప్రతిరోజూ 40 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ రైతుల ఆవేదనను ప్రభుత్వానికి తెలియజేస్తున్న నాయకుల కృషి అభినందనీయం అని అన్నారు ?రైతుల తరఫున పోరాటం ఆగదని రైతు ఏడ్చిన వ్యవసాయం, రాజ్యం ఎన్నటికీ బాగుపడదని రైతులకు న్యాయం జరిగేంత వరకు బీఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తాం అని తెలిపారు ?కార్యక్రమంలో ?ఈ సైకిల్ యాత్ర మరియు కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్, కాశీపాక వాసు, సురేష్, పల్లె మధులతో పాటు కౌన్సిలర్ విన్నం సుజాత రవీందర్, మాజీ కౌన్సిలర్ నాంపాని సురేష్ బాబు మరియు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

చొప్పదండి ని కరువు మండలంగా ప్రకటించాలి

- -బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి

చొప్పదండి /కరీంనగర్, అక్టోబర్ 28(అక్షరం న్యూస్)

చొప్పదండి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, రైతులను రైతు కూలీలను చేతివృత్తుల వారిని ఆదుకోవాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బిజెపి రూరల్ శాఖ ఆధ్వర్యంలో ఈ మేరకు బిజెపి నాయకులు చొప్పదండి డిప్యూటీ తహసిల్దార్ సర్దార్ మన్ మిత్ సింగ్ కు వినతిపత్రం సమర్పించారుగ్రామాల్లో కూడా తాగునీటి ఎద్దడి రానున్నందున గ్రామ పంచాయతీల వారీగా నీటి ఎద్దడి నివారణకు ప్రణాళికను రూపొందించాలని,కరువు పరిస్థితుల వలన బావులు ఎండిపోయి ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాలువ నీళ్లు కూడా రానందున పంట నష్టపోతున్న రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలని,పొలాలు బీళ్ళు ఉండే ప్రమాదం ఉన్నందున కూలీలకు ప్రభుత్వం హామీ ఇచ్చిన సంవత్సరానికి 12 వేల రూపాయల చొప్పున ఇవ్వవలసిన మూడు సంవత్సరాల పెండింగ్ నిధులు ప్రతి కూలికి 36000 చొప్పున విడుదల చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.



రైతుల రుణాలపై వడ్డీని మాఫీ చేయాలని దీర్ఘకాలిక రుణాల కిస్తులను వాయిదా వేయించాలని కూడా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మినారాయణ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ గౌడ్, ల్లా కౌన్సిల్ మెంబర్ గొల్లగట్టయ్య, మండల ప్రధాన కార్యదర్శులు జిట్ట కుమార్ కొమ్ము రమేష్ ,ఎడ్ల సురేష్, చల్ల అనూష్, సీనియర్ నాయకులు తోట కోటేష్ ,బైరగొని కిట్టు గౌడ్, తిరుపతి గౌడ్, జక్కుల శంకర్ , తాటికొండ కుమార్, రాపెల్లి శ్రీనివాస్, మంచి కట్ల మల్లేష్,కళ్లెం మనిష్ రెడ్డి ,అమర కొండ తిరుపతి, గుండె వెంకటేష్,గుర్రం సమరసింహారెడ్డి, సాదుల రమేష్, వడ్లూరి సుధాకర్,ముద్దం చందుపాలోజి వెంకటరమణ, అఖిల్, లింగంపల్లి కళ్యాణ్, మ్యాకల రాములుమడ్డి పరుశురాములు, రాజేందర్, పోరండ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609